# THE INSPIRATION

## GOVERNMANENT DEGREE COLLEGE

MYDUKUR-516172, YSR KADAPA (Dist) A.P

(Affiliated to Yogi Vemana University, YSR.Dist)

Website : www.gdcmydukur.ac.in Email ID : mydukur.jkc@gmail.com


## VISION OF THE COLLEGE

"Wholistic development of the student through value-based education which could be manifested in his/her integrity, enhanced employability skills and being sensible to the mankind and environment."


MONTH : JULY Year: 2024 Vol: I Issue: 7



*EDITORIAL BOARD*

**Dr P NARAYANA REDDY**
**PRINCIPAL**

**EDITORS :**

**Sri K Subhan Saheb,**
**Vice Principal**

**Sri M Radharam,**
**Lecturer in English**

**Dr P Venkata Krishna Reddy,**
**Lecturer in Botany**


CONTENTS


- Help Desk
- Alluri Sitarama Raju Jayanthi
- World Zonosis Day
- World Population Day
- Digital Literacy
- Basha Retirement
- Swacchata hi Seva


**"Some of the brightest minds in the country can be found on the last branches of the Classroom" -Dr.A P J Abdul Kalam.**

# Principal's Desk (Brief Overview of all Events)



**Dear readers the college is happy to share the curricular, co-curricular and extra-curricular activities conducted during the month of July, 2024. The college celebrated Alluri Sitarama Raju Jayanthi, Zoonoses Day, Arthika Akshrasyata Admission Compaign and campus cleaning. All the important days of the month were celebrated by the respective departments and the college in which staff and students were a part.**

**Thank You**


**Dr P NARAYANA REDDY,**

**M.Sc.,M.Phil.,Ph.D**

**PRINCIPAL**


**Govt.Degree College,**

**Mydukur, YSR KADAPA (Dist).**

**Andhra Pradesh-516172.**

# Help Desk

## డిగ్రీ ప్రవేశాల కొరకు ఉచిత హెల్ప్ డెస్క్



**మైదుకూరు సూర్య వాస్తవం :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు హెల్ప్ డెస్క్ ని అనగా డిగ్రీ చేరబోయేటువంటి విద్యార్థులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ వివిధ రకాలైన కోర్సులు పట్ల అవగాహన కలిగించడానికి హెల్ప్ డెస్క్ ఏర్పరచామని ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియ జేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈరోజు నుండి డిగ్రీ ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి డిగ్రీ చేరబోయేటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ప్రవేశ రిజిస్ట్రేషన్ చేయడమే కాక వివిధ రకాల కోర్సుల పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగించడానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పరిచామని తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రవేశ రుసుము ఎస్సీ ఎస్టీ కేటగిరీకి 200 బీసీ కేటగిరీకి 300 మరియు ఓసి వారికి 400 మాత్రమే రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా కట్టిన తర్వాత ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడుతుంది. కావున ఈ అవకాశాన్ని మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు వినియోగించు కోవలసినదిగా తెలియజేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాల కొరకురిజిస్ట్రేషన్ ఉచితంగా చేస్తామని తెలియజేశారు. తమ కళాశాలలో అనగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు బిఎస్సి బాటని బిఎస్సి జువాలజీ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ బిఎ హిస్టరీ గ్రూపులలో ప్రవేశం పొందవచ్చు అని తెలియ జేశారు. తమ కళాశాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన పీహెచ్డీ చేసిన అధ్యాపక బృందం ఉండటం వల్ల గత రెండు సంవత్సరముల నుండి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో తమ విద్యార్థులు రాణిస్తూ ఉన్నారని అలాగే ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్టడీ అవర్స్ మెయింటెయిన్ చేయటం, ప్రాక్టికల్స్ సంబంధించిన తరగతు లను ప్రతి దినం నిర్వహించటం, సు విశాలమైన ఆట మైదానం చక్కటి పచ్చటి ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతుంది అని మరీముఖ్యంగాఏపీ స్కిల్ హబ్ ద్వారా జాబ్ ఓరియెంటెడ్ కోర్సు లపైట్ల ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల డిగ్రీతో పాటు జాబ్ పొందే అవ కాశాలు మెండుగా ఉన్నాయని ప్రిన్సిపల్ తెలియ జేశారు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు 10 వ తేదీ వరకు గడువు ఉన్నదని తర్వాత 11 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు అని సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులు ఆయా కళాశాలలో 20వ తేదీ నుండి తరగతులకు హాజరు కావలసి ఉంటుందని ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి తెలియజేశారు.

వార్త

## డిగ్రీ ప్రవేశాలకు ఉచిత హెల్ప్ డెస్క్

మైదుకూరు జులై 2, ప్రభాతవార్త :



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరబోయె విద్యార్థులకు ఉచితంగా నమోదు, వివిధ రకాలైన కోర్సులపట్ల అవగాహన కలిగించడానికి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి తెలియజేశారు. ఈ సంధర్బంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మంగ్లవారం నుండి డిగ్రీ ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభించామని కావునా మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి డిగ్రీ చేరబోయెటటువంటి విద్యార్థిని/విద్యార్థులకు ఉచితంగా ప్రవేశ రిజిస్ట్రేషన్ చేయడమే కాక వివిధ రకాల కోర్సుల పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగించడానికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఎర్పాటు చేశామని తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రవేశరుసుము ఎస్సీ,ఎస్టీ కేటగిరీకి రూ,200,బీసీ కేటగిరికి రూ,300, ఓసి కేటగిరి వారికి రూ,400ల రిజిస్ట్రేషన్ పీజును ఆన్లైన్ ద్వారా కట్టిన తర్వాత ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడుతుందని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థులు వినియోగించుకొవలసినదిగా తెలియజేశారు. మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు బిఎస్సి, బాటనీ, బిఎస్సీ జువాలజీ, బీఎస్సి కంప్యూటర్ అప్లికేషన్లు మరియు బిఎ హిస్టరీ గ్రూపు లలో ప్రవేశం పొందవచ్చునని తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ఈనెల 10వ తేది వరకు అవకాశం ఉన్నదని తర్వాత 11వతేది నుండి 15వ తేది వరకు వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవచ్చునని సెలక్ట్ అయినటువంటి విద్యార్థులు ఆయా కళాశాలలో 20వ తేది నుండి తరగతులకు హాజరుకావలసి ఉంటుందని తెలియజేశారు.

జ్యోతి


www.jyothidaily.com

03 Jul 2024

Jyothi Andhra Pradesh And Rayalaseema

## డిగ్రీ ప్రవేశాల కొరకు ఉచిత హెల్ప్ డెస్క్

మైదుకూరు – జ్యోతి న్యూస్:



ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు హెల్ప్ డెస్క్‌ని అనగా డిగ్రీ చేరబోయేటువంటి విద్యార్థులకు ఉచితంగా రిజిస్ట్రేషన్, వివిధ రకాలైన కోర్సులు పట్ల అవగాహన కలిగించడానికి హెల్ప్ డెస్క్ ఏర్పరచామని ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మంగళవారం నుండి డిగ్రీ ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి డిగ్రీ చేరబోయేటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ప్రవేశ రిజిస్ట్రేషన్ చేయడమే కాక వివిధ రకాల కోర్సుల పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగించడానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పరిచామని తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రవేశ రుసుము ఎస్సీ,ఎస్టీ కేటగిరీకి 200 బీసీ కేటగిరీకి 300, ఓసి వారికి 400 మాత్రమే రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా కట్టిన తర్వాత ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడుతుంది. కావున ఈ అని మరీ ముఖ్యంగా ఏపీ స్కిల్ హబ్ ద్వారా జాబ్ ఓరియెంటెడ్ కోర్సులపైట్ల ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల డిగ్రీతో పాటు జాబ్ పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రిన్సిపల్ తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు 10 వ తేదీ వరకు గడువు ఉన్నదని తర్వాత 11 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు అని సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులు ఆయా కళాశాలలో 20వ తేదీ నుండి తరగతులకు హాజరు కావలసి ఉంటుందని ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ రెడ్డి తెలియజేశారు.

# ALLURI SITA RAMA RAJU JAYANTHI

Alluri Sita Rama Raju Jayanthi on 04th July, 2024 was observed with great reverence and enthusiasm to honor the legacy of the renowned freedom fighter. Principal Dr P Narayana Reddy inaugurated the meeting and garlanded the photo frame of Shri Alluri than he gave his message and importance to celebrate this function. Celebrations will include special events such as commemorative speeches, highlighting his significant contributions to India's independence struggle. The day serves as a reminder of his bravery and the enduring spirit of resistance against oppression.







NATIONAL SERVICE SCHEME (NSS)
4 July, 2024
జయంతి





# World Zoonosis Day

World Zoonosis Day 2024, observed on July 6, focuses on raising awareness about zoonotic diseases—those that can be transmitted from animals to humans. Principal **Dr P Narayana Reddy** highlighted the importance of preventing these diseases through improved animal health, hygiene practices, and early detection. Organizer **Dr C Narashimha Rao** Lecturer in Zoology Educational campaigns and health seminars will emphasize the interconnectedness of human, animal, and environmental health, promoting strategies to reduce the risk of zoonotic outbreaks. It's a call to strengthen collaborative efforts between veterinarians, healthcare providers, and the public to protect both human and animal populations.





ప్రజాశక్తి

# రేబిస్ వ్యాధి రాకుండా కుక్కలకు టీకాలు

**ప్రజాశక్తి - ముద్దనూరు**

ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా రేబిస్ వ్యాధి రాకుండా కుక్కలకు టీకాలు వేసినట్లు ప్రాంతీయ పశు వైద్యశాల ఇన్‌ఛార్జి సహాయ సంచాలకులు డాక్టర్ వాసా శ్రీనివాస తెలిపారు. స్థానిక, మండలంలోని ఆయా పశు కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల వద్ద శనివారం శ్రీనివాస ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ టీకా వేసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది సూర్యబాబు, నాగయ్య, పాల్గొన్నారు.

**మైదుకూరు :** ప్రపంచ జంతువుల సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా శనివారం మైదుకూరు పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో 21 పెంపుడు కుక్కలకు యాంటీ రెబిస్ టీకాలు వేసినట్లు పశు వైద్యుడు డాక్టర్ గురివిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..** మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ జూనోసెస్ డేను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులను సరైన పద్ధతుల్లో పెంచడం ద్వారా వాటి నుండి వచ్చే అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి.నరసింహారావు 1885 జూలై 6న లూయిస్ పాశ్చర్ మొట్టమొదటిసారిగా పిచ్చికుక్క కరిచిన బాలుడికి వ్యాధి నిరోధక టీకా ఇచ్చి ప్రాణాలు కాపాడిన సందర్భానికి గుర్తుగా ఆ రోజును ప్రపంచ జూనోసెస్ డేగా జరుపుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, అధ్యాపకులు అయ్యవారెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, రాధారాం, అనురాధ, లక్ష్మి, చెన్న రాయుడు, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నారాయణరెడ్డి

Date: 2024-07-07, Edition:YSR Kadapa, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

జ్యోతి

07 Jul 2024
Jyothi Andhra Pradesh And Rayalaseema

# ప్రపంచ జూనోసెస్ డే నిర్వహణ




**మైదుకూరు - జ్యోతి న్యూస్:**

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జూనోసెస్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన తన ప్రసంగంలో, పెంపుడు జంతువులను సరైన పద్ధతుల్లో పెంచడం ద్వారా వాటి నుండి వచ్చే అనేక వ్యాధులను నివారించవచ్చని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి. నరసింహారావు, 1885 జూలై 6న లూయిస్ పాశ్చర్ మొట్టమొదటిసారిగా పిచ్చికుక్క కరిచిన బాలుడికి నిరోధక టీకా ఇచ్చి ప్రాణాలు కాపాడిన సందర్భానికి గుర్తుగా ప్రపంచ జూనోసెస్ డే జరుపుకుంటున్నామని చెప్పారు. జంతువుల నుండి మానవులకు వ్యాధులు సంక్రమించకుండా సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అయ్యవారెడ్డి, నవనీశ్వర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సుభాన్ సాహెబ్, రాదారం, అనురాధ, లక్ష్మి, చెన్న రాయుడు, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి

# పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి

**ప్రొద్దుటూరు :** స్థానిక పశువైద్య కళాశాలలో శనివారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాసప్రసాద్ మాట్లాడుతూ లూయిస్ పాశ్చర్ తొలిసారిగా యాంటిరేబిస్ టీకాను విజయవంతంగా ఒక బాలుడికి ఇచ్చి ప్రాణాలు కాపాడినందుకు గుర్తుగా జూలై 6న ప్రపంచ జూనోసిస్ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. పెంపుడు జంతువుల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. యజమానులు పెంపుడు జంతువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. జూనోటిక్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 122 పెంపుడు జంతువులకు ఉచితంగా యాంటి రేబిస్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.అనూష, పశువైద్య చికిత్స సముదాయం విభాగాధిపతి డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ రేవతి, డాక్టర్ శివ సుదర్శన్, డాక్టర్ విద్యాసాగర్, తృతీయ, ఆఖరి సంవత్సరం పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

**వ్యాధులు రాకుండా చూసుకోవాలి**

**మైదుకూరు :** పెంపుడు జంతువుల ద్వారా వ్యాధులు రాకుండా యజమానులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి అన్నారు. ఆ కళాశాలలో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జూనోసిస్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు జంతువులను సరైన పద్ధతుల్లో పెంచాలని తెలిపారు. వాటి ద్వారా వచ్చే అనేక వ్యాధులను పలు జాగ్రత్తలతో నివారించవచ్చని పేర్కొన్నారు. జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి.నరసింహారావు మాట్లాడుతూ 1885 జూలై 6న లూయిస్ పాశ్చర్ పిచ్చికుక్క కరిచిన బాలుడికి మొట్టమొదటి సారిగా వ్యాధి నిరోధక టీకా ఇచ్చి ప్రాణాలు కాపాడారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



**ప్రొద్దుటూరు : కుక్కకు టీకా వేస్తున్న డాక్టర్ శ్రీనివాసప్రసాద్**

**కుక్కలకు యాంటీ రేబిస్ టీకాలు**

**కలసపాడు :** స్థానిక పశువైద్యశాలలో ప్రపంచ జూనోసిస్‌డే సందర్భంగా కుక్కలు, పిల్లులకు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగిందని పశువైద్యాధికారి వెంకటేశ్వర్‌రావు తెలిపారు. జూనోసిస్ వ్యాధులు అనగా జంతువుల నుంచి మనుషులకు, మనుషుల నుంచి జంతువులకు వ్యాధి రావడం అని అన్నారు. ఈ జూనోటిక్ వ్యాధులలో చాలా రకాల జబ్బులు, బ్యాక్టీరియా, వైరస్, ప్రోటోజోవల్, ఫంగస్ జబ్బులు ఉన్నాయన్నారు. వీటిలో ముఖ్యంగా రేబిస్ పిచ్చికుక్క కాటు వ్యాధి చాలా డేంజర్ వ్యాధి అని అన్నారు. కుక్కకాటు, పిల్లికాటు ద్వారా మనుషులకు వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ వైరస్‌కు టీకా మాత్రమే ఉందన్నారు. జబ్బు వచ్చినచో మరణం తథ్యం కావున కుక్క కరిచిన వెంటనే సమీప పీహెచ్‌సీలో 5 రోజులు టీకా వేయించుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి జబ్బుల బారి నుంచి కాపాడుకోవాలని తెలిపారు.



**మైదుకూరు : కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి**

Date: 07/07/2024, Edition: YSR Kadapa (Proddatur), Page: 9
Source : https://epaperapp.sakshi.com/

# Financial Literacy

Financial awareness is crucial for both students and employees to manage their finances effectively. For students, understanding budgeting, saving, and debt management prepares them for financial independence and responsible spending. Workshops and seminars on these topics can provide valuable insights. Employees benefit from financial literacy by learning about investments, retirement planning, and managing personal finances. Promoting financial awareness empowers individuals to make smarter financial choices, reducing stress and improving overall financial health. Awareness about bank schemes is essential. Banks often offer specialized schemes tailored for students, including low-interest loans, and financial literacy programs.








## మైదుకూరు: ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.పి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి ఏదైనా బ్యాంకులో రూ.20 చొప్పున ఇన్సూరెన్స్ చేయడం ద్వారా రూ.2 లక్షల ప్రమాద బీమా గురించి అలాగే బ్యాంకులు కల్పిస్తున్న అనేక వసతుల గురించి వివరించారు. కార్యక్రమంలో NSS ప్రోగ్రాం ఆఫీసర్ పివి కృష్ణారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**ప్రజాశక్తి - మైదుకూరు**

విద్యార్థులు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు ప్రభుత్వా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదైనా బ్యాంకులో రూ.20 ఇన్సూరెన్స్ చేయడం ద్వారా రూ.2 లక్షల ప్రమాద బీమా, బ్యాంకులు కల్పిస్తున్న వసతుల గురించి వివరించారు. బ్రహ్మాచారి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ ఆర్థిక నేరాలు ఎలా జరుగుతున్నాయో, వాటిపట్ల ఎలా జాగ్రత్త ఉండాలో వివరించారు. పీఎంజెజెబివై, ఏపీవై వంటి కార్యక్రమాల పట్ల విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, జంతు శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి నరసింహారావు, వాణిజ్య శాస్త్ర ఆధ్యాపకులు చెన్నరాయుడు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date: 2024-07-30, Edition:YSR Kadapa, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ఈనాడు
epaper.eenadu.net

**ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై అవగాహన : మైదుకూరు:** ఆర్థిక అక్షరాస్యత, సైబర్ నేరాలపై సోమవారం మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ పి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆన్‌లైన్, క్రెడిట్ కార్డులు, స్కిమ్మింగ్, స్క్రీన్ షేర్, స్పైపింగ్, రుణాల పేరుతో జరుగుతున్న మోసాలను వివరించారు. బ్యాంకు ద్వారా కల్పిస్తున్న కేంద్ర పథకాలపై అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బ్రహ్మాచారి సూచించారు.

Date : 30/07/2024 EditionName : ANDHRA PRADESH( YSR ) PageNo :



# CAMPUS CLEANING

Every fourth Saturday of the month 27th July, 2024, our college campus organizes a dedicated cleaning day to maintain a pristine environment. Students, staff, and NSS volunteers come together to tackle various cleaning tasks, including litter collection, sweeping, and tidying common areas. This initiative not only ensures a clean and inviting campus but also fosters a sense of community and shared responsibility.

















# Retirement Function

Dr. P Narayana Reddy Principal of GDC, Mydukur, extend his heartfelt gratitude to Sri D. Basha, Record Assistant, on his retirement. His unwavering commitment and exceptional service have greatly contributed to our institution's success. Sri Basha's meticulous work and positive attitude have set a remarkable example for us all. We wish him a joyful and fulfilling retirement.







